# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

మంగళవారం,జూన్, 09,,2026

పేజీలు : 8


## రైల్వే బ్రిడ్జిని ఢీ కొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.!

ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని కొత్త లంకపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బ్రిడ్జిని ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. మిగతా ప్రయాణికులు సురక్షితంగా బయటపడినట్లు సమాచారం. ప్రమాద సమయంలో ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారు. ఏలూరు జిల్లా చెక్కపల్లి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులతో వెళ్తుండగా కొత్త లంకపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు:జిల్లా కలెక్టర్





మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 8 : (ప్రజా దర్బార్ ) వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రంలో గల పిల్లి కొట్యాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. జోస్ రాజశేఖర్ ,

బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రంలో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి.:జిల్లా కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా దర్బార్ ): సఖి కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమర్ధవంతంగా తమ విధులను నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాలలోని సఖి కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్, తదిత ర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డు లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్న ప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమి టని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయక పోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయా ల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవ హరించడం ఏమిటని మండిప డ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరఫున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై నిర్వహించే అవగాహన కార్యక్ర మాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహిం చాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చ రించారు.




## తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు.

తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు సోమవారం ప్రవేశించాయి. నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల మీదుగా ఇవి రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఈ నెల 4వ తేదీన కేరళను తాకిన రుతుపవనాలు క్రమంగా కదులుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను దాటి తెలంగాణలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రానున్న రెండు, మూడు రోజుల్లో తెలంగాణలోని మరిన్ని ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు ఇవి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, జూన్ 11-12 తేదీల మధ్య రుతుపవనాలు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాన్ని తాకే అవకాశం ఉంది.

# మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదం పంపిణీ

## - బూర్గంపహాడ్‌లో ఉబ్బసం రోగులకు పంపిణీ

## - మహమ్మద్ హుస్సేన్ అలీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ జూన్ 7 మృగశిర కార్తె సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉబ్బసం, ఆయాసం రోగులకు చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని మహమ్మద్ హుస్సేన్ అలీఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మృగశిర కార్తె రోజున చేప ప్రసాదం తీసుకుంటే ఉబ్బసం, ఆయాసం, దగ్గు లాంటి శ్వాసకో వ్యాధులు నయమవుతాయని శతాబ్దాలుగా ప్రజల విశ్వాసం. ఉదయం 5 గంటల నుంచే జిల్లా చుట్టుపక్కల గ్రామాలు పోలవరం ముంపు గ్రామా ల నుంచి వందలాది మంది ఉబ్బసం రోగులు క్యూలో బారులు తీరారు. మహమ్మద్ హుస్సేన్ అలీ బృందంతో కలిసి పసుపు, మూలికలతో తయారుచేసిన ఔషధాన్ని చేపపిల్ల నోటిలో ఉంచి రోగులకు తినిపించారు.పరిమిత రుసుము తీసుకుని పేదలు, పెద్దలు



అందరికీ చేప ప్రసాదం అందజేశారు.హుస్సేన్ అలీ మాట్లాడుతూ "మా తాతముత్తాతల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. మృగశిర కార్తె రోజు ఈ ప్రసాదం తింటే ఏడాదిపాటు ఉబ్బసం నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్మకం. అందరికీ పంపిణీ చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు కూడా పాల్గొని రోగులకు సూచనలు చేశారు. సుమారు 1000 మందికి పైగా చేప ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కిషన్‌రెడ్డిపై విమర్శలు సరికావు: డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి




చేవెళ్ల,జూన్ 8(ప్రజాదర్బార్ ): కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మాల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు.ఈమేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో సహకారం అందిస్తోందని పేర్కొన్నారు.కేంద్రం చేస్తున్న కృషిని గుర్తిస్తూ పరస్పర సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడం అవసరమని వైభవ్‌రెడ్డి పేర్కొన్నారు.

# లోన్ యాప్ వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

## - అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

మల్కాజిగిరి, జూన్ 8,(ప్రజాదర్బార్): లోన్ యాప్ వేధింపులు భరించలేక వివాహి త ఆత్మహత్య చేసుకున్న సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నేరేడ్ మెట్ జె.జె నగర్ కు చెందిన తిరు మల రేవంత్ కుమార్, శివదానపు దేవనం దిని (25) భార్యభర్తలు. వీరిరువురు ఎస్ఎస్ బీ క్లాసిక్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటు న్నారు. వీరిది ప్రేమ వివాహం. కృష్ణాజిల్లా గణపవరం గ్రామానికి చెందిన దేవనందిని, వెస్ట్ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల ప్రాంతానికి చెందిన తిరుమల రేవంత్ కుమా ర్ ను ప్రేమించి, 2022 నవంబర్ 8న వివా హం చేసుకుంది. వివాహానంతరం, గత 3 సంవత్సరాలుగా నేరేడ్మెట్‌లో నివసిస్తూ ఇద్దరూ ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఈ నెల 7న ఉదయం 10 గంటల సమయంలో రేవంత్ కుమార్ పని మీద బయటకు వెళ్లాడు. అనంతరం పలు మార్లు ఫోన్ చేసినప్పటికీ దేవనందిని స్పందించకపోవడంతో ఇంటికి వచ్చి చూడ గా, బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు చున్నితో ఉరివే సుకుని కనిపించింది. వెంటనే ఆయన, పోలీసులకు సమాచారం అందించాడు. కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించిన పోలీ సులు,మృతురాలి మొబైల్ ఫోన్‌ను పరిశీలిం చగా, ఆమె ఓ గుర్తుతెలియని లోన్ యాప్ ద్వారా రుణం తీసుకున్నట్లుగా గుర్తించారు. రుణం చెల్లింపులో జాప్యం జరగడంతో లోన్ యాప్ నిర్వాహకులు పదే పదే ఫోన్ చేసి డబ్బులు చెల్లించాలని ఆమెని వేధింపులకు గురిచేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైం ది. ఈ వేధింపులను తట్టుకోలేకనే ఇంట్లో ఎవరూ లేని సమయం లో దేవనందిని ఆత్మ హత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తు న్నారు. కాగా, తన కూతురు మృతిపై తండ్రి భీమవరపు వెంకటరెడ్డి నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ తన కుమార్తె మరణం, భర్త పాత్రపై అనుమానం ఉందని ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా, మృతురా లి బంధు వులు కూడా పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం కోసం ఇంటి నుంచి వెళ్లిపో యిన తర్వాత దేవనందిని కుటుంబ సభ్యు లతో అసలు సంబంధాలు కొనసాగిం చలేదని తెలిపారు. కేవలం లోన్ యాప్‌ల బెదిరిం పులే ఆమె



మృతికి కారణం కాక పోవచ్చని, దీని వెనుక ఏదైనా కుట్ర (లేదా) కుటుంబ విభేదాలు ఉండే అవకాశం ఉందని అను మానం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతు రాలి భర్త పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయా లని, బాధిత కుటుంబానికి న్యాయం చేయా లని వారు పోలీసులను కోరారు. కేసు నమో దు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగి స్తున్నామని నేరేడ్ మెట్ పోలీసులు తెలిపారు

# కాళేశ్వరం ముక్తివనం పార్కులో మొక్కల పంపిణీ: -ప్లాస్టిక్ తొలగింపు డ్రైవ్

కాళేశ్వరం,జూన్08,ప్రజాదర్బార్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహాదేవ్‌పూర్ డివిజన్ పరిధిలోని మహాదేవ్‌పూర్ రేంజ్ కాళేశ్వరం ముక్తివనం పార్కు ఆవరణలో సోమవారం రోజున భక్తులకు మొక్కల పంపిణీ కార్యక్రమం, ప్లాస్టిక్ తొలగింపు డ్రైవ్ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులకు మొక్కలను అందజేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పార్కు ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బంది శ్రమదానం చేసి తొలగించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరిస్తూ, పర్యాటకులు, స్థానికులు ప్లాస్టిక్ రహిత కాళేశ్వరం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, పంపిణీ... -మండల్ విద్యాధికారి జి.సురేష్.

మల్దకల్ జూన్ 8( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని నూతన విద్యా సంవత్సరం 2026-27 ప్రారంభాన్ని పుర స్కరించుకుని మండల వనరుల కేంద్రం మల్దకల్‌లో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరి యు ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకుపాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను మండల విద్యాధి కారి జి. సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి. సురేష్ మాట్లాడుతూ, విద్యార్థు లకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన పాఠ్యపు స్తకాలు, నోటు పుస్తకాలు అందు బాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే ప్రతి విద్యార్థికి పుస్తకాలు అం దేలా ప్రధానోపా ధ్యాయులు చర్య లు తీసుకోవాలని సూచిం చారు.అలాగే విద్యార్థుల నమోదు పెం పు, క్రమమైన హాజరు, నాణ్యమైన బోధన, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపా ధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,మండల వన రుల కేంద్రం సిబ్బంది వెంకటే ష్,విజయ్, పరమన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కిషన్‌రెడ్డిపై విమర్శలు సరికావు: గౌండ్ల కృష్ణగౌడ్



చేవెళ్ల, జూన్ 08(ప్రజాదర్బార్) : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణగౌడ్ విమర్శించారు. సోమవారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని విస్మరించి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీపై విమర్శలు చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే బీజేపీ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రభుత్వ పనితీరుపై తుది తీర్పు ప్రజలదేనని అన్నారు. కేంద్రం అందిస్తున్న నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వాస్తవాలు తెలుసునని చెప్పారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, జూన్ – 08 ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## మధిర గూడూరుకు రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని వినతి

## ఆర్డీఓకు మహిళలు,వృద్ధులతో కలిసి వినతిపత్రం అందజేసిన సర్పంచ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,ప్రజాదర్బార్ జూన్ 8:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో బీబీనగర్ మండలం గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధిర గూడూరు గ్రామ మహిళలు,వృద్ధులు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.గత రెండున్నరేళ్లుగా రేషన్ సరుకుల కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని,వృద్ధులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు .గ్రామానికి,హైవే రోడ్డుకు సమీపంలో రేషన్ షాపును అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.సమస్యపై సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ



త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానా సత్యనారాయణ,వార్డు సభ్యులు దొనకొండ శ్రీరాములు,బింగి లావణ్య రమేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మోజిగూడెంలో ధాన్యం గోదాం ప్రారంభం

## -రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్,ప్రజాదర్బార్ జూన్ 8: చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ధాన్యం నిల్వ కోసం ఏర్పాటు చేసిన నూతన గోదాంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,సర్పంచ్ జువ్వి నర్సింహ్మతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు నిల్వ సౌకర్యం కల్పించేందుకు ప్రారంభించిన ఈ గోదాంలో సుమారు లక్ష ధాన్యం బస్తాలను నిల్వ ఉంచే సామర్థ్యం ఉందన్నారు. కార్యక్ర మంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని



అంజయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,యు వజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి,ఊదరి స్వామి,ఐతరాజు శివ,ఏపీఎం యాదయ్య,జీపీఓ గాలయ్య,గణేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగించాలి

### -అంగన్వాడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండు సులోచన బెస్త సంపూర్ణ. -అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి.

మహబూబాబాద్ టౌన్ మహబూబాబాద్ జూన్ 08 (ప్రజాదర్బార్): రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ, పి ఎం శ్రీ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగించాలని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండు సులోచన బెస్త సంపూర్ణ లు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ కేంద్రాలను అంగన్వాడీలకే అప్పగించాలని జాయింట్ కలెక్టర్ కు అంగన్వాడి యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు గుండు సులోచన బెస్త సంపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీలు 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని... వీరికి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ మొత్తం 4131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని అంగన్వాడి కేంద్రాలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయము చేసి ఐసిడిఎస్ను బలోపేతం చేయాలి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. అంగన్వాడి కోశాధికారి పగిడి పాల తిరుపతమ్మ. మంగమ్మ. భారతి జ్యోతి లలిత సుభద్ర హేలియా సంధ్య వనజ సుజాత విజయ తదితరులు పాల్గొన్నారు.




# కోతులు బాబోయ్.. కోతులు

## -ఇళ్లలో చొరబడి కూరగాయలు వస్తువులు కరాబ్ చేస్తున్న వైనం

### -ఆగమాగం చేస్తున్న వానరాలు -బెంబేలెత్తుతున్న ప్రజానీకం - పట్టించుకోని అధికారులు, గ్రామపంచాయతీ పాలక వర్గం





బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ జూన్ 7 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకుపెరిగిపోతున్నాయి. ఇళ్లలో చొరబడి ఏది దొరికితే అది ఎత్తుకెళ్లి నానా హంగామా విధ్వంసం సృష్టిస్తున్నాయి. చూ..అంటూ అడ్డు వెళ్లితే మీద ఎగబడి కరుస్తూ తీవ్రంగా గాయపరుసున్న సంఘటనలు నెలకొన్నాయి. దీంతో స్థానిక ప్రజలు రోడ్లు, వీధుల వెంబడి నడవాలంటేనే జంకుతున్నారు. పదుల సంఖ్యలో ఉన్న కోతులు ప్రస్తుతం వందల సంఖ్యకు చేరుకున్నాయి. గుంపుగా వస్తూ ఇంటి తలుపులు తీసుకొని ఇళ్లలోకి చొరబడుతున్నాయి. ఇండ్లలోని వస్తువులు కూరగాయలు, బియ్యం పప్పులు ఏది ఉంటే అది ఎత్తుకెళ్తున్నాయి. బియ్యం బస్తాలు, వడ్ల బస్తాలను ఆగమాగం చేస్తున్నాయి. గతంలో కూడా గ్రామ పంచాయతీ వారు కోతుల బెడద అధికంగా ఉందని గ్రామస్తుల కోరిక మేరకు కోతులను పట్టించారు. అయినప్పటికీ తిరిగి వాటి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నా యి. ఎక్కడ ధాన్యం ఆరబోసిన అక్కడికి గుంపులు గా చేరి ఆరబోసిన ధాన్యాన్ని ముక్కుతో పాటు చిందరవందర చేస్తూ ఆగమాగం చేస్తున్నాయి. కొంతకాలంగా మండల కేంద్రంలో కోతుల సంచా రం విపరీతంగా పెరిగిపోయింది. స్థానిక ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ఇళ్లలో నుంచి బయటకు వెళ్లేటప్పుడు చేతిలో కర్రలు పట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుందని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇళ్లపైకి చేరి పెంకలు విప్పి పగలగొడుతున్నాయి. వీధుల గుండా నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులు , చిన్న పిల్లల పైకి దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. జనం రోడ్లపైకి రావాలంటేనే తీవ్ర భయాందోళనకు గువుతున్నా రు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ప్రజలను తీవ్రంగా గాయపరుస్తున్న వానరసైన్యాన్ని పట్టించి వాటి నుంచి నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.మండల కేంద్రం లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా గెలిచిన పాలకవర్గం, గెలిచిన వెంటనే కోతుల బెడద కుక్కల ు గడిచిన కనీసం ఆ హామీని నెరవేర్చే ఆశలు కూడా కరువయ్యాయి... మండలంలోని పక్క పంచాయతీలో గెలిచిన పాలకవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ సఖ్యతతో అంతర్ రాష్ట్రాల నుంచి కోతులు పట్టే వారిని పిలిపించి కోతికి 200 నుంచి 300 వరకు డబ్బులు ఇచ్చి కోతులను పట్టించడం జరిగింది. కనీసం ఆ విషయాలు తెలుసుకొని అయిన మండల కేంద్రంలో అలాంటి పనులు చేసి గ్రామ ప్రజలను కోతుల బారి నుండి విముక్తి చేయాలని గ్రామంలోని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు...

# చండూరులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వార్డు సభలు

చండూరు జూన్ 8 ( ప్రజా దర్బార్ ) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ( 99 డేస్ యాక్షన్ ప్లాన్ ) "పర్యావరణ వారోత్సవము" కార్యక్రమములో భాగంగా తేది: 04.06.2026, 06.06.2026, 08.06.2026 మరియు 10.06.2026 రోజులలో వార్డు సభలను నిర్వహించాల్సి ఉండగా దానిలో భాగంగా మూడవ రోజు వార్డుసభ సమావేశాలు సోమవారం అనగా తేది: 08.06.2026 న ఉదయం:10:00 గంటలకు 1వ & 7వ వార్డులు లింగమయ్య గుడి, 4వ & 5వ వార్డులు అంగడిపేట మల్లన్న గుడి దగ్గర మరియు 3వ వార్డు లకినేనిగుడెం రామాలయం వద్ద సంబంధిత వార్డు కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబర్స్ మరియు వార్డు ఆఫీసర్స్ అధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు అంగడిపేట వార్డు సభలో మాట్లాడుతూ, "ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో ప్రతి పేదవాడు లబ్ది పొందేలా చూస్తామని తెలియజేసారు. వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆయన గుర్తుచేసారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైనేజీ శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చండూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు.సంబంధిత వార్డు సభలలో ఆయా వార్డు కౌన్సిలర్స్ మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత మరియు ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని వార్డులలో కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలియజేసారు. అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు , 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత యాదవరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ శ్రీనివాస్ , 5వ వార్డు కౌన్సిలర్ కొన్రెడ్డి మధు, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న, మున్సిపల్ మేనేజర్ జి. రాములు, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్ , వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్స్,ఆర్ పి లు మరియు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, ప్రజాదర్బార్ జూన్ 8 వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 72 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు సరైన సమయంలో ఎరువులు విత్తనాలు అందించాలి

మాదుగులపల్లి (ప్రజా దర్బార్) జూన్ 08:- మాదుగుల పల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిధంగా రైతులకు సేంద్రియ పద్ధతి ద్వారా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని రసాయనిక ఎరువులను తగ్గించాలని సేంద్రియ ఎరువులు వాడాలని ఇట్టి విషయంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలను అరికట్టాలని ఎవరైనా రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలను విక్రయించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న జిల్లా నాయకులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు మండల నాయకులు దాసరి యాదగిరి రామలింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్‌లో ఫ్లెక్సీల జోరు.. ప్రయాణికుల అవస్థలు
## -వేడుకల వేదికగా మారిన సంస్థాన్ నారాయణపురం బస్టాండ్

సంస్థాన్ నారాయణపురం,ప్రజాదర్బార్ జూన్ 8: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రస్తుతం ప్రయాణికుల కోసం కాకుండా రాజకీయ ఫ్లెక్సీలు,వివిధ కార్యక్రమాలకు అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఏ చిన్న కార్యక్రమం జరిగినా బస్టాండ్ ముఖద్వారానికి అడ్డంగా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయ నాయకుల జన్మదినాలు,జయంతులు,వర్ధంతి కార్యక్రమాలు తరచూ బస్టాండ్ ప్రాంగణంలోనే నిర్వహిస్తుండటంతో బస్టాండ్ సందడిగా మారుతోంది. ఫ్లెక్సీలు బస్సుల రాకపోకలను కనిపించనివ్వకపోవడంతో ప్రయాణికులు ఎండలో రోడ్డుపై నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు,మహిళలు,విద్యార్థులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ప్రజా రవాణా కేంద్రంగా ఉన్న బస్టాండ్‌ను రాజకీయ కార్యక్రమాలకు వేదికగా మార్చడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. బస్టాండ్‌లో ఫ్లెక్సీల ఏర్పాటు,కార్యక్రమాల నిర్వహణపై అధికారులు దృష్టి సారించి నిబంధనలు అమలు చేయాలని,ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# తొలి క్రియేటర్ ఎకానమీ సమ్మిట్ విజయవంతం



హైదరాబాద్, జూన్ 08 (ప్రజా దర్బార్) : అమరావతి సమీపంలోని చినకాకానిలో భారత్ డీఎంఎఫ్, ఆర్‌టీఐహెచ్, ఏపీఐఎస్ సంయుక్తంగా నిర్వహించిన 'క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్-2026' విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 200 మందికి పైగా డిజిటల్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కంటెంట్ సృష్టి, ఏఐ, క్రియేటర్ మోనిటైజేషన్, ఐపీఆర్, బ్రాండ్ భాగస్వామ్యాలపై నిపుణులు సెషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా 'క్రియేటర్స్ జోన్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' ప్రదానం చేశారు. భారత్ డీఎంఎఫ్ చైర్మన్ విశ్వ సీఎం, ఉపాధ్యక్షులు విపిన్ ఉన్ని, ఏపీఐఎస్-ఆర్‌టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, ట్రూజోన్ సోలార్ బై సన్‌టెక్ సీఈఓ జక్కుల శ్రీనివాస్, తెనాలి డబుల్ హార్స్ ఎండీ శ్యామ్ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. క్రియేటర్ ఎకానమీ ద్వారా యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

# ఈ నెల 20 న లోక్ అదాలత్ విజయవంతం చేద్దాం
## -జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి.

ప్రజాదర్బార్, కరీంనగర్ :ఈ నెల 20 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రో లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పరం రాజీ పడటంలో న్యాయవాదులు మరియు పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. మీడియాషన్ కో ఆర్డినేటర్లు కూడా కాక్షిదారులని కౌన్సిలింగ్ ద్వారా రాజీ పడేట్టు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీరామ్ చిట్స్ మరియు కెనరా బ్యాంకు మేనేజర్లు కూడా వారి ఖాతాదారులపై కేసులు విరమించుకోవడానికి చర్చల ద్వారా ప్రయత్నించాలని కోరారు. ఈ సమావేశం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్, అశోక్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జల శ్రీనివాస్, తునికి వేణు గోపాల్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పోలకొండ దయాకర్ వర్మ జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, మగ్గిడి నర్సయ్య, గురిజెల గోపి, రాజశేఖర్, కోల అశోక్, తుల రాజేందర్ ఉన్నారు.




# ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు సభ నిర్వహణ

హుజరాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, జూన్ 8 (ప్రజా దర్బార్): జమ్మికుంట 8 జూన్ 26 జమ్మికుంట మున్సిపాలిటీ 18 వ వార్డు లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, లోతట్టు ప్రాంతాల్లో నెలకొనే సమస్యలు, పారిశుద్ధ్య అంశాలపై ఈ సభలో విస్తృతంగా చర్చించారు. మరియు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా తదితర వార్డు సమస్యలను ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వార్డు ప్రజలు తమ సమస్యలను వార్డు కౌన్సిలర్ కూతాటి తిరుపతికి తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కూతాటి తిరుపతి మాట్లాడుతూ ప్రజలు తెలిపిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దేశిని కోటి – స్వప్న . పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్. వార్డు ఆఫీసర్ రామరాజు, వార్డు సిబ్బంది మారుతి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఏఎన్ఎం వాణి, డాక్వా ఆర్పీ సరిత, ఆశా వర్కర్ సుజాతతో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చదువీడు పిల్లలను బడిలో చేర్పించండి

మక్తల్ జూన్ 8 ప్రజాదర్బార్ మక్తల్ :సోమవారం మంతన్ గోడ్ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లలు చేర్పించి చదివించడం వల్ల ప్రభుత్వం వారికోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రోత్సకాలను పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ బడిలో చేరిన పిల్లలకు ప్రభుత్వం ఎదుగుదల కోసం పౌష్టికారాన్ని ఉదయం అల్పాహారము, పాలు, రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక భోజనంతో పాటు, రోజు విడిచి రోజు గుడ్డు అందిస్తుందని . ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఐఎఫ్పి ద్వారా శిక్షణ పొందిన టీచర్లతో విద్యా బోధన,జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలను రాజకీయ పదవులను అందుకున్నారని. ఇటీవల ప్రకటించిన పదవ తరగతిలో మంతన్ గోడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత తో మండల ప్రభుత్వ పాఠశాలల్లో రెండవ, మూడవ స్థానాలతో విజయం సాధించారని. 15 మంది విద్యార్థులు నవోదయ పాఠశాలల్లో సీటు సాధించ డం గ్రామానికి గర్వకారణమని ప్రభుత్వ పాఠశాల యొక్క ఔన్నత్యని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సర్పంచ్, ఉప సర్పంచ్.వార్డు సభ్యులు పలుశాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాల్లో చదువీడు పిల్లలను చేర్పించాలని గ్రామ సభలో మాట్లాడుతున్నమండల విద్యాధికారి



# ఆకతాయిలకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్

## - అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా: అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు-'శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు" - ఎస్ఐ మేడాప్రసాద్ హెచ్చరిక

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ జూన్ 7 బూర్గంపహాడ్ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఆకతాయిలకు, అసాంఘిక శక్తులకు లిఎస్ఐ మేడా ప్రసాద్లి ఝలక్ ఇచ్చారు. మండల పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ: 1. ఆకతాయిలకు వార్నింగ్:లి బస్టాండ్, పాఠశాలలు, కాలేజీల వద్ద అమ్మాయిలను వేధించడం, బైక్లపై ర్యాష్ డ్రైవింగ్, గ్రామాల్లో గొడవలకు దిగడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. 2. లిఅసాంఘిక కార్యకలాపాలపై నిఘా:లి గంజాయి, గుడుంబా, పేకాట శిబిరాలు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ గోవుల రవాణా,మద్యం బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాం. సమాచారం అందిన వెంటనే దాడులు చేస్తాం. 3. లిజీరో టాలరెన్స్:లి "శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. చట్టం ముందు అందరూ సమానమే" అని స్పష్టం చేశారు. 4. లిఅక్రమాలపై స్పెషల్ డ్రైవ్:లి పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావిత గ్రామాలైన సారపాక, లక్ష్మీపురంలో వలస కూలీల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం. గత వారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరిచారు. అందులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. బహిరంగంగా మద్యం సేవిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేశారు. "మీ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయండి లేదా స్టేషన్కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని ఎస్ఐ కోరారు. డీఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన డీజీపీ సూచనలను పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



# తక్కువ నీటి లభ్యతలో పండే పంటలను సాగు చేయాలి.. జిల్లా కలెక్టర్

నెక్కొండ ప్రజాదర్బార్, జూన్ 8: వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జూన్ మొదటి లేదా మూడో వారంలో వర్షాలు కురిస్తే వరితో పాటు అంతర్ పంటలను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని, జూలైలో వర్షాలు ప్రారంభమైతే తక్కువ నీటి అవసరం ఉన్న కందులు, మినుములు, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పంట దిగుబడులు పెంచుకోవాలనే ఉద్దేశంతో అధిక రసాయన ఎరువులు, పురుగుమందులు వాడరాదని కలెక్టర్ హెచ్చరించారు. రసాయనాల అధిక వినియోగం వల్ల మానవ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడటమే కాకుండా నేల సారవంతత కూడా దెబ్బతింటుందని చెప్పారు. సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, తడి చెత్త, పొడి చెత్త, బయో వేస్ట్, సానిటరీ వేస్ట్లను వేర్వేరుగా సేకరించి రీసైక్లింగ్కు సహకరించాలని సూచించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మరియు జనాభా లెక్కల కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. సరైన ధ్రువపత్రాలతో అధికారులకు సహకరించడం ద్వారా ఓటు హక్కు పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఆడపిల్లల విద్యకు కుటుంబాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని స్వతంత్రంగా ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంతో పాటు కుటుంబాభివృద్ధిపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంటూ తల్లిదండ్రులు అలాంటి వాటిని నిరోధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి ఎంపీడీవో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి :ఎంపీఓ శ్రీనివాసరావు

పినపాక, జూన్ 08, ప్రజాదర్బార్: పినపాక మండలం బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ బాపనమ్మ అధ్యక్షతన గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీఓ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ తాతారావు హాజరై గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారులు తదితర ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ తాతారావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తానంచర్ల గ్రామం నుండి ఎర్ర జెండాలోకి చేరికలు

మరిపెడ ప్రజాదర్బార్ జూన్ 8:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల మేజర్ గ్రామ పంచాయతీలోని కామ్రేడ్ సీత వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కా అల్వాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక, కర్షక, కష్టజీవులకు అండగా సిపిఐఎం ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని వీరయ్య అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఒక్క నెలలోనే పెట్రోల్, డీజిల్, 100 గ్యాస్ ధరలు, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచి, పేదలు నిత్యవసర వస్తువులు కొని తినలేని పరిస్థితులలో జీవిస్తున్నారని అన్నారు, ఈ సందర్భంగా తానంచర్ల గ్రామపంచాయతీలో సభ నిర్వహించడం జరిగిందని, కొత్తగా పార్టీలోకి కొంతమందిని ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు పార్టీలో చేరిన వారు, సీత వెంకన్న, పోలె పాక గణేష్, పగిళ్ల సత్యం, పోలె పాక ప్రవళిక, సీతా నాగేశ్వరరావు, పోలె పాక ప్రభాస్, పోలె పాక వీరన్న, ప్రవీణ్ మరియు కొమ్ము మహేష్, మరి కొంతమంది పార్టీలో చేరటం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాలు రాజన్న, మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, వ్య కా సా మండల అధ్యక్షులు ఎండీ ఇమామ్ సాబ్, రైతు సంగం మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, అల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారానే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యం

నర్సంపేట (ప్రజాదర్బార్)08 జూన్ : వార్డు సభల ద్వారానే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యం అని, వార్డు సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ పేర్కొన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని 8,17,19, 20 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వార్డు సభలకు ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ మరియు మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆనాడు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు మరోసారి దరఖాస్తు చేసుకొనుటకై వార్డు సభల ద్వారా అవకాశం కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం ్ధ వహించాలని, పట్టణ ప్రజలు తమకు మున్సిపాలిటీ నుండి అందజేసిన డబ్బాలలో తడి పొడి చెత్త ఇంటి వద్ద వేరు చేసుకుని మున్సిపల్ వాహనాలకు అందజేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి, ఎండి అయూబ్ ఖాన్, ఎలకంటి విజయ్ కుమార్, దొంగల రజిత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండి గౌసియా, ఆర్ పి లు ఉమ, రజిత, వార్డ్ ఆఫీసర్స్ సిద్ధార్థ్, తరుణ్, మున్సిపల్ సిబ్బంది రమేష్, నవీన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

నిర్మల్, జూన్ 8(ప్రజాదర్బార్, ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రం, యాకర్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, ఇంకా పూర్తి చేయాల్సిన కొనుగోలు ఎంత ఉందో అడిగారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



రైతులు ధాన్యం కొనుగోలుపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, మిగిలిన ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ తక్షణమే పూర్తి చేస్తామని అన్నారు.అనంతరం ఖానాపూర్ మండల కేంద్రం, మస్కాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మొత్తం కొనుగోలు వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ తనిఖీలలో కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్లు విజయ కాంతారావు, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహవీర్ పథకానికి రాపిడో-మోర్త్ భాగస్వామ్యం



హైదరాబాద్, జూన్ 08 (ప్రజా దర్బార్) : రాపిడో, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్, హైవేస్(మోర్త్) రహవీర్ పథకంపై దేశ వ్యాప్తంగా అవగాహన పెంచేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు రాపిడో కో ఫౌండర్ అరవింద్ సంక సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నితిన్ గాడ్కరి, మోర్త్ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీలు మరియు అరవింద్ సంక సమక్షంలో ప్రారంభించచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 4 లక్షల మందికి పైగా రాపిడో కెప్టెన్లు ఏకకాలంలో 'రహవీర్ ప్రతిజ్ఞ' స్వీకరించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన తొలి గంట(గోల్డెన్ అవర్)లో బాధితులకు సకాలంలో సహాయం అందించేలా ప్రజలను ప్రోత్సహించడమే రహవీర్ పథకం లక్ష్యం అని తెలిపారు. రహవీర్ పథకంపై అవగాహన కోసం రాపిడో తన టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్ 400కు పైగా నగరాల్లోని కెప్టెన్ నెట్‌వర్క్‌ను వినియోగించి ఇన్-యాప్ ఎడ్యుకేషన్, సోషల్ మీడియా ప్రచారాలు, కెప్టెన్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు.

# కుసుమ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి..బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్కజంగారెడ్డి

ప్రజాదర్బార్. కందుకూర్.జూన్.8 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కందుకూరు మండలం లోని నేదునూర్ గ్రామంలో కుసుమ పంట ను.ప్రభుత్వం కొనుగోలు చేయడం సంతోషకరమని బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు ఈరోజు గత మూడు నెలలుగా నేదునూరు గ్రామానికి చెందిన రైతులు కుసుమ పంట కొనుగోలు చేయాలని తన దగ్గరికి రావడం తో.తను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి దగ్గరికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దగ్గరకి ప్రభుత్వ అధికారుల దగ్గరికి ఈ విషయాన్ని తీసుకెళ్లి నేదునూరు గ్రామంలో రైతులు అత్యధికంగా కుసుమ పంట వేశారని వారికి వివరించి పంట కొనుగోలుచెయ్యాలి అని. చేయకపోతే విపరీతమైన నష్టంరైతులకు కలుగుతుందని లక్షల్లో రైతులు మునుగుతారని అధికారులకు వివరించడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి దీనిపై చొరవ తీసుకొని రైతుల పంటను



కొనుగోలు చేయడం సంతోషకర మైన విషయం అని ఆయన అన్నారు ఈ సందర్భంగా నేదునూరు గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ బొక్క నరసింహారెడ్డి గారికి శాలువాతో సన్మానించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోబీజేపీ.పార్టి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తేరటి లక్ష్మణ్ ముదిరాజ్. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్. . పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఓబీసీ మోర్చా నాయకులు సోమరాజు వెంకటేష్ గంగుల కృష్ణారెడ్డి గంగుల వెంకటరెడ్డి సురసాని భూమి రెడ్డి మైసయ్య వరుణ్ నరసింహ నవీన్ . గ్రామ రైతులు పార్టీ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన

మిర్యాలగూడ,జూన్8(ప్రజాదర్బార్)ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు దీూ= అన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ .మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్న వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ ఆదేశాలతో ఈరోజు 9వ వార్డు ప్రకాష్ నగర్ లో వార్డు సభలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రతి ఇంటికి చెట్లు నాటడం తడి మరియు పొడి చెత్త వేరు చేయడం ఇంకుడు గుంతల నిర్మాణం మరియు వార్డు శానిటేషన్ విషయంలో మహిళలకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డ్ ఆఫీసర్ అంగన్వాడీ కార్యకర్తలు ఆర్పీలు మరియు పొదుపు సంఘం అధ్యక్షురాలు అవుట ధనలక్ష్మి మహిళలు హాజరు కావడం జరిగింది .9 వ వార్డు ప్రకాష్ నగర్ కౌన్సిలర్అవుట శ్రీనివాస్ .







# ఇందిరమ్మ ఇల్లు పూర్తయిన బిల్లులు చెల్లించడం లేదు -- కలెక్టర్ సారు మాకు న్యాయం చేసి బిల్లులు ఇప్పించాలి

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జూన్ 8. భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహలు పూర్తయిన బిల్లులు ఇవ్వడం లేదని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఎస్ ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి పల్లవి, ముత్యాల యుగంధర్, గోస్కుల నిర్మల, నరసింహ చారి, రమ, లలిత, శ్యామలకు మొదట విడుదల ఇల్లు మంజూరు కాక ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. అంతేకాక ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ ప్రక్రియను హౌసింగ్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కూడా పరిశీలించారు ఇల్లు పూర్తయిన ఇప్పటివరకు హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యంతో బిల్లులు రావడం లేదని వాపోయారు ఈ విషయంగా జిల్లా కలెక్టర్ వెంటనే రోజుకి తమకు ఇందిరమ్మ బిల్లులను ఇప్పించాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వము సీఎం



రేవంత్ రెడ్డి ఇందిరమ్మ గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు వెంటనే అందించాలని పత్రికల ద్వారా మీడియా ద్వారా తెలుతున్నప్పటికీ మాకు మాత్రం బిల్లులు అందించడంలో హౌసింగ్ అధికారులు తప్పిదంతో ఆలస్యం అవుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మన ఇసుక వాహనం పథకం ద్వారా ఇసుక కేటాయించాలి, అక్రమ రవాణా నివారణకు కమిటీ

**- లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు-ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు కార్యకలాపాలు నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్-కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్**

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 08 (ప్రజాదర్బార్): మన ఇసుక వాహనం పథకం ద్వారా ఇసుకను కేటాయించాలని.. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిస్ అన్నారు. జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా, మన ఇసుక వాహనం పథకం అమలు, లింగ నిర్ధారణ పరీక్షలు, మాతా శిశు సంరక్షణ,క్లినికల్ హాస్పిటల్ అనుమతులు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుకను అందించాలని, ఇసుక రీచ్ లు కలిగిన ప్రదేశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, అందుకోసం జిల్లాస్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించడం జరిగిందని అందులో ఆర్డీవో, ఎడి మైనింగ్, పోలీస్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, రవాణా శాఖ అధికారి, తదితరులు ఉంటారని ఈ యొక్క కమిటీ పూర్తిగా మన ఇసుక వాహనం పథకం అమలు, ఇసుకను అక్రమంగా తరలించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, కేవలం ఉదయం పూట మాత్రమే ఇసుక రవాణా చేసే విధంగా ఏర్పాటు చేయాలని ప్రత్యేక పోస్టులు నియమించాలని పోలీస్ రెవెన్యూ అన్ని విభాగాల ను ఆదేశించారు. జిల్లాలో అక్రమ స్కానింగ్లు, అబార్షన్లు జరగకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని, మాతా, శిశు మరణాలను జరగకుండా చూడాలని, హాస్పటల్కు తనిఖీ వెళ్ళినప్పుడు తగిన నిబంధనలు పాటిస్తున్నారా లేదా సంబంధిత సీనియర్ వైద్యులు ఉన్నారా లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు జరిగే ప్రాంతాలను గుర్తించి స్థానిక వైద్యుల చేత సమాచారం తెలుసుకొని, మెడికల్ షాపులలో మందుల అమ్మకాలను పరిశీలించాలని తెలిపారు. క్లినికల్ హాస్పిటల్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తులు పకడ్బందీగా అన్ని విభాగాల వారు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఎలాంటి నిబంధనలు పాటించకుండా దరఖాస్తు చేస్తే తిరస్కరించాలని ఆదేశించారు. హాస్పటల్లో పనిచేసే వైద్యుల వివరాలను తెలుసుకోవాలని, సూపర్ స్పెషాలిటీ, హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, తదితర హాస్పిటల్స్ లో మౌలిక వసతులు ఫైర్, త్రాగునీరు ,పార్కింగ్, సిబ్బంది వివరాలు చెక్లిస్ట్ ప్రకారం తనిఖీ చేయాలని



ఆదేశించారు. లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు, బాల్యవివాహాలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం అవగాహన కల్పించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలా ప్రచారం నిర్వహిస్తే చాలా వరకు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రైవేటు హాస్పటల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ప్రాథమిక వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలని, తద్వారా లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రత్యేక విభాగం ద్వారా అక్రమ ఇసుక రవాణా, మందుల షాపులపై నిరంతర పర్యవేక్షణ, ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, పోలీస్, తహసిల్దార్లు ఎడి మైనింగ్ వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఐఎంఐ, కోర్టు, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి:చైర్మన్ జూపల్లి శశికళ రమేష్

అశ్వారావుపేట, ప్రజా దర్బార్, జూన్ 8 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. 6, 7, 8వ వార్డుల సభలు మున్సిపల్ కార్యాలయం వద్ద, 9వ వార్డు సభ నందమూరి నగర్ యూపీఎస్ పాఠశాలలో,

14, 17వ వార్డుల సభలు కాళింగుల బజారులో జరిగాయి. మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభల్లో వ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, ఉచిత విద్యుత్ సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. దీంతో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం




ఆయా వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలు సమర్పించిన వినతులు, స్థానిక సమస్యలపై చర్చించి పరిష్కారానికి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ తూడి దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్లు కొల్లి రవికిరణ్, రేహానా షేక్, కారం కనకదుర్గ, భుక్య ఉదయజ్యోతి, గుంట గీతాశ్రీ, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారాముల దర్శనానికి కాలినడకన భక్తుల యాత్ర

అన్నపురెడ్డిపల్లి, జూన్ 08 (ప్రజాదర్బార్ ):- అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో భక్తి పారవశ్యం నెలకొంది. గ్రామంలోని శ్రీ దాసాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందిన భక్తులు, అనంతరం కాలినడకన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి బయలుదేరారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా భక్తులు అబ్బుగూడెం నుంచి కొత్తగూడెం మార్గం గుండా కాలినడకన ప్రయాణించి భద్రాచలానికి చేరుకుంటారు. మార్గమధ్యంలో భజనలు, రామనామ స్మరణలతో భక్తిశ్రద్ధలతో ముందుకు సాగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. భద్రాచలం చేరుకున్న అనంతరం శ్రీ సీతారాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రలో యువకులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల కాలినడక యాత్ర విజయవంతంగా సాగాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర గ్రామంలో భక్తి భావాలను మరింత పెంపొందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

## వర్షపు నీటి సంరక్షణకు కృషి చేయాలి

తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 8:తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చాడ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వర్షపు నీటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.భూగర్భ జలాల పెరుగుదలకు నీటి సంరక్షణ ఎంతో అవసరమని తెలిపారు.అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరారు.గ్రామసభలో అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించి,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సందీప్ రెడ్డి,మండల పరిషత్ అధికారి,వైద్యాధికారులు,వ్యవసాయ అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఐకేపీ సిబ్బంది,బీఎల్ఓ,పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి శ్రీహరి పేరిట ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ..

మక్తల్ జూన్ 8(ప్రజాదర్బార్ మక్తల్ మక్తల్ పట్టణంలోని స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాకిటి శ్రీహరి గారు మంత్రి పదవి చేపట్టి సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. తొలుత ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి గారి పేరుమీద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అంతరం దాదాపు వందలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సాయంత్రం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి పేరు మీదట... స్వామివారికి రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులు భక్తులు పాల్గొని రథాన్ని లాగారు.



అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, నాయకులు లక్ష్మారెడ్డి, గణేష్ కుమార్, అల్వూరి రవికుమార్, కట్టా సురేష్ గుప్తా, అమర్, వార్డు కౌన్సిలర్ లు వెంకటేష్, రహీం పటేల్, నాయకులు నీలప్ప, గోవింద్ రావు, నీలగౌడ్, శంకర్, మంజూర్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, శ్రీనివాస్, అంజి, నాయకులు చంద్రకాంత్ గౌడ్, వాకిటి శ్యామ్, కావలి రాజేందర్, నూరుద్దీన్, గాయత్రి అనిల్, బోయ నర్సింహ, కల్లూరి గోవర్దన్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు గౌడ్, వాకిటి భాస్కర్,బ్యాగరి సురేష్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

పరిగి జూన్ 8 (ప్రజాదర్బార్ ) రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే డా, టి. రామ్మోహన్ రెడ్డి సూచించారు. పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెల్ల జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ తొలిసారిగా తెల్ల జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతుగా నిలుస్తోందన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చి విక్రయించడం ద్వారా ప్రభుత్వ మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా




నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతుల శ్రేయస్సు, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి:జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి

నారాయణఖేడ్, జూన్08(ప్రజా దర్బార్) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యా హక్కు చట్టం ను అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉల్లంఘిస్తూ, విద్యాసంస్థలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని విమర్శించారు. విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు.అలాగే, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులకు అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టి, విద్యార్థుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఇసాక్, పుప్పల అభిషేక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## -- డిఆర్ఓ వసంత కుమారి.



భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 8. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ వసంత కుమారి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 75 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు నుండి స్వీకరించిన సమస్యల దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ల నియామకాలను అడ్డుకుంటాం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,జూన్ 8:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ,ప్రీ ప్రైమరీ పాఠశాలల పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఇప్పటికే పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకే ప్రీ ప్రైమరీ బోధన బాధ్యతలు అప్పగించాలని,లేనిపక్షంలో కొత్త టీచర్ల నియామకాలను అడ్డుకుని ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యితో కాంగ్రెస్ వినూత్న నిరసన

- ఇందిరా చౌక్‌లో కాంగ్రెస్ వంటా వార్పు -- బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు.-విశ్వగురు అంటూ ప్రజలపై ధరల భారం మోపుతున్న మోదీ.. - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.- రాహుల్ గాంధీ హెచ్చరించినట్లే ధరలు పెంచుతున్న మోదీ.- మోదీ సర్కార్ పేదోడి పొట్ట కొడుతోంది: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ధ్వజం-400 నుంచి 1200కు గ్యాస్ ధర -- ఇదేనా అచ్చే దిన్?-- కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్. రాష్ట్ర బీజేపీ ఎంపీలు నోరు విప్పండి -- లేకుంటే దద్దమ్మలే. - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. గ్యాస్ ధర రూ.29 పెంపు -- బీజేపీపై కాంగ్రెస్ నేతల ఫైర్. ఉజ్వల పథకాన్ని ఉత్త పథకంగా మార్చిన మోదీ. - అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్.







ప్రజాదర్బార్, కరీంనగర్ : కేంద్రంలోని ఎన్‌డీఏ నేతృత్వ బీజేపీ ప్రభుత్వం పెంచిన ఎల్‌పీజీ గ్యాస్ ధరలకు నిరసనగా సోమవారం కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన, వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో, బీజేపీ వ్యతిరేక నినాదాల ప్లకార్డులతో రోడ్డుపై కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కాంగ్రెస్ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మాట్లాడారు: గత నెల రోజులుగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలంపైన రక్షకట్టినట్లుగా విపరీతమైన ధరలను పెంచుతూ పరిస్థితులను మనం చూస్తున్నాము.. పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిన్న ఎల్పిజి గ్యాస్ ధర ఒకేసారి 29 రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతున్న నరేంద్ర మోడీ సర్కారుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు వారు మొదటి నుండి చెబుతున్నట్లుగా ఈ ఎన్నికల తర్వాత నరేంద్ర మోడీ దేశ ప్రజలపై ధరల పెంపు భారం మోపబోతున్నారని దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ మోసపూరిత కేంద్ర ప్రభుత్వంపై మనమందరం పోరాడటానికి సిద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీ గారు హెచ్చరించినట్లుగానే ఎన్నికలు మోయగానే ఇప్పుడు ఇంధన ధరలు పెంచి వాటి ప్రభావం నిత్యవసరాలు పై పడటంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు, ఒకవైపు నరేంద్ర మోడీ నేను విశ్వగురు అని ఇది వికసిత భారత్ అని ప్రచారం చేసుకుంటూనే ఈ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని అంటగడుతూ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ ధరలను దించేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఇట్టి పరిస్థితుల్లోనూ మోడీ సర్కార్ కు బుద్ధి వచ్చే విధంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ప్రతి విషయంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు తమ నోరు విప్పాలని డిమాండ్ చేస్తున్నాము పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై విపరీతమైన భారం పడుతుంటే మీరు నోరు విప్పకుంటే మంచిది కాదని ఇక్కడున్న కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులుతో పాటు రాష్ట్రంలో ఉన్న ఎంపీలు ఏం పీకుతున్నారు అని ప్రశ్నిస్తున్నాం, ప్రతి విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసే మీరు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని, ఇ

ప్పటికైనా ప్రజలు మిమ్మల్ని క్షమించాలంటే మీ నోరు విప్పాలని మోడీ అమిత్ షా ధరలను ఎందుకు పెంచుతున్నారని ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని మేము బయట తిరగలేని పరిస్థితి ఉందని ఈ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రశ్నిస్తారా లేక చేతకాని దద్దమ్మలుగా మిగిలిపోతారా తేల్చుకోవాలని ఈ సందర్భంగా బిజెపి నేతలను ప్రశ్నిస్తున్నాము అని అన్నారు. "మోదీ ప్రభుత్వం పేదోడి పొట్ట కొడుతోంది. 2014లో 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు 1200 దాటింది. సబ్సిడీ ఎత్తేసి ఉజ్వల పథకాన్ని ఉత్త పథకంగా మార్చారు. గ్యాస్ నింపుకునే స్థోమత లేక మళ్లీ మహిళలు కట్టెల పొయ్యిల వైపు చూస్తున్నారు. ఇదేనా మీరు తెచ్చిన 'అచ్చే దిన్'? వంటింట్లో మంట పెట్టిన బీజేపీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు. కేంద్రం వెంటనే ధరలు తగ్గించి పాత సబ్సిడీని పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజాగ్రహం తప్పదు అని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్నీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ కి రాసిన వినతి పత్రం ను కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, మల్లికార్జున రాజేందర్,పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకుల నరసయ్య, మడుపు మోహన్,పర్వతం మల్లేశం, గంట శ్రీనివాస్ కళ్యాణి, పడాల అజయ్ గౌడ్, భాస్కర్ నాయక్, వెన్నం రజిత రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రహమాన్, అమీర్, భగవాన్ దాస్, వాయినాల సత్యనారాయణ, బండి శరణ్య, సత్తినేని శ్రీకాంత్, షబానా మహమ్మద్, వీర దేవేందర్, సిరిపురం లావణ్య నాగ ప్రసాద్, అస్తపురం తిరుమల, జల్లోజు శ్రీనివాస్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, వజీర్, వసీం, శిల్ప, వేముల పుష్పలత, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, శ్రీరాముల రమేష్, నెల్లి నరేష్, సుదర్శన్, వహాబ్, పొన్నం మధు, పెంట శేఖర్, గోపు మల్లారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైమద్, మూల జైపాల్, నాగుల సతీష్, దండు రవీందర్, రామిడి తిరుపతి, సలీమ్ ఉద్దీన్, చింతల కిషన్, శారద, ఎలగందుల మునీందర్,ఈశ్వరి, ఇమామ్, కలిముద్దీన్, కాసెట్టి శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, బొబ్బిలి విక్టర్, గడప శ్రీనివాస్, అందే శంకర్, ఇమ్రాన్, ఊకంటి రవీందర్ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జీడి రమేష్, జ్యోతి రెడ్డి, హసీనా, హర్ష మల్లేశం, వేల్పులవెంకటేష్, పోరండ్ల రమేష్, ములకల కవిత, కోడూరు రవీందర్ గౌడ్, కర్రె పావని, మీసా రమాదేవి, కొల గాని అనిల్ తో పాటు బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కార్యకర్త సభ్యులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుసగా పత్రిక లో కథనాలు వచ్చిన పట్టించుకోని అధికారులు

## మంత్రి హామీలు ఎన్నికల వరకే పరిమితమా

మాడుగులపల్లి (ప్రజాదర్బార్) జూన్08:–చెరువుపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .అడుగడుగునా లోతైన గుంటలు ఉండటంతో రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా నిండిపోయి చెరువును తలపిస్తున్నాయి. రోడ్డు మధ్యలో బ్రిడ్జి కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది.రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలో రోడ్లు ఇలా ఉండటం చాలా బాధాకరమని స్థానికులు అంటున్నారు. వారం రోజులలో స్కూలు ప్రారంభమైతే స్కూల్ బస్సులు బ్రిడ్జిలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది కాబట్టి అధికారులు దృష్టి సాధించి మండల కేంద్రం నుంచి గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ కీలక రహదారిని కనీసం పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే దారిలో తిరుగుతున్నా, కనీసం గుంతలు పూడ్చే నాథుడే కరువయ్యారని మండిపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక పడిపోయి తీవ్ర గాయాలపాలవుతున్నారు.గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కేసీఆర్ పాలనపై విమర్శలు చేసే ముందు

# కాంగ్రెస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలి

### --బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ

### --కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

కొందుర్గు జూన్ 08(ప్రజాదర్బార్):-తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై కొందురు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, ప్రజల తీర్పును అవమానించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకుడు, కొందుర్గు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. కొందుర్గు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆయన ఈ మేరకు మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలకు "చిప్ప చేతికి ఇచ్చారు" అనే వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినవేనని ఆయన అన్నారు. నిజంగా కేసీఆర్ పాలనలో ప్రజలకు ఉపయోగం లేకపోయి ఉంటే తెలంగాణ ప్రజలు వరుసగా రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని ఎందుకు అందించారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని రామకృష్ణ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కొత్త జిల్లాల ఏర్పాటు, గ్రామీణ అభివృద్ధి, వైద్య కళాశాలల స్థాపన, గురుకులాల విస్తరణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు ప్రత్యక్షంగా లబ్ధి పొందారని, అలాంటి కార్యక్రమాలను ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కూడా పూర్తిగా రద్దు చేయలేకపోతున్నారని అన్నారు. గత ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి కొనసాగిస్తూనే, అదే ప్రభుత్వాన్ని విమర్శించడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని రామకృష్ణ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని, ప్రజలు రోజురోజుకూ నిరాశ చెందుతున్నారని అన్నారు. హామీల అమలుపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు మాటలు కాదు, పనులు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల రేగడి చిల్కమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంపై కూడా రామకృష్ణ ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా లక్ష గృహాల ప్రారంభోత్సవం నిర్వహించిన రోజున రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక ప్రోటోకాల్ అమలులో ఉంటుందని తెలిపారు. అలాంటి సందర్భంలో స్థానికంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను, ముఖ్యంగా గ్రామ సర్పంచులను ఎందుకు పక్కన పెట్టారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రకటించిన నాయకులు, అదే సమయంలో ప్రోటోకాల్‌ను ఎందుకు విస్మరించారో ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమని రామకృష్ణ పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న సర్పంచులు గ్రామ పాలనలో కీలక భాగస్వాములని, వారిని పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. "ఇంటి యజమాని పిలిస్తేనే వస్తారు" అనే వ్యాఖ్యలు బాధ్యతాయుత నాయకులు చేయాల్సినవి కావని ఆయన అన్నారు. వ్యక్తిగత గృహప్రవేశం అయితే ఆ వాదనకు అర్థం ఉంటుందని, కానీ ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇళ్ల పంపిణీ, గృహప్రవేశ కార్యక్రమాలు ప్రజా కార్యక్రమాల కిందకు వస్తాయని వివరించారు. అలాంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం, వారిని భాగస్వాములను చేయడం అధికారులూ, నిర్వాహకులూ పాటించాల్సిన బాధ్యత అని అన్నారు. గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన సర్పంచులకు గౌరవం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని రామకృష్ణ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలుగా మార్చే ప్రయత్నాలు చేయకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. తాము ఎలాంటి వివాదాలను ప్రోత్సహించడం లేదని, కానీ స్థానిక ప్రజాప్రతినిధుల గౌరవం, హక్కుల విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజాప్రతినిధులకు సముచిత గౌరవం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య సంప్రదాయాలను




కాపాడాలని ప్రభుత్వాన్నీ, నాయకులను కోరారు. తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మరచిపోరని రామకృష్ణ అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇతరులపై విమర్శలు చేయడం కంటే కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వం చేసిన పనులు, అమలు చేసిన హామీలు, ప్రజలకు అందించిన ప్రయోజనాల గురించి మాట్లాడితే ప్రజలకు మరింత ఉపయోగం ఉంటుందని సూచించారు. ప్రజలే అంతిమంగా తీర్పు చెప్పేవారని, రాజకీయ విమర్శల కంటే ప్రజల అభివృద్ధే ముఖ్యమని రామకృష్ణ స్పష్టం చేశారు.

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు- వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్







రాజన్న సిరిసిల్ల, జూన్ -08 నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. నక్షలి సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలి

## ప్రజావాణిలో టియూడబ్ల్యూజే ఐజేయు నాయకుల వినతి



జగిత్యాల ప్రతినిధి జూన్ 08 (ప్రజా దర్బార్) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలని డిఈవో రాముకు సూచించారు. సమస్య తెలుపగానే తక్షణం స్పందించిన అదనపు కలెక్టర్ కు జర్నలిస్టులు యూనియన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు. జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల్ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ,సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, సభ్యులు రాజిరెడ్డి, గాండ్ల వేణు, మనోజ్, జగిత్యాల టౌన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి నారాయణరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అలిశెట్టి మదన్ మోహన్, లక్ష్మారెడ్డి, బుర్ర సత్య నారాయణ గౌడ్, క్రాంతి, రాజు నాయక్, భూషణం, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## -- ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలి




హుస్నాబాద్, జూన్ 8 (ప్రజాదర్బార్): హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు. పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తరగతి గదుల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేయడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యను వ్యాపారంగా నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు, ఆట స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇటువంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, తల్లిదండ్రుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శులు రంజిత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి..!

## - ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి-దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్



హుస్నాబాద్ జూన్ 08 (ప్రజాదర్బార్): హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 4,6,7,9,16 వార్డులలో వార్డు సభ లు వార్డ్ కౌన్సిలర్ల అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వార్డు సభలకు ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి హాజరు కావడం జరిగింది. వార్డ్ సభలు నిర్వహించిన అనంతరం రోడ్ లు శుభ్రపరచడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, మొక్కలు నాటడం,స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లించడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పట్టణ పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని,వార్డ్ సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ పిల్లి తిరుపతి , గడిపె సంపత్, వైద్యం కిరణ్ ప్రసాద్,కో ఆప్షన్ మెంబర్ వున్న లావణ్య, మున్సిపల్ అధికారులు,జవాన్ లు మెప్మా రిసోర్స్ పర్సన్స్,ఆశా వర్కర్ లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం.



దౌల్తాబాద్, జూన్ 8 (ప్రజా దర్బార్) 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం దౌల్తాబాద్ మండల వనరుల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని తమ పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కనకరాజు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే ప్రతి విద్యార్థి చేతిలో పుస్తకాలు ఉండేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠ్యపుస్తకాలు కీలకమని, వాటిని సకాలంలో పంపిణీ చేయడం ద్వారా బోధన-అభ్యాస ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, త్యాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఫ్రాన్సిస్ శౌరి, సుధాకర్, పరశురాములు, మహేష్, రాజయ్య, లోకేశ్వర్ రావు, సమియొద్దీన్, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రాల నుంచి మారుమూల గ్రామ పాఠశాలల పాఠ్య పుస్తకాలు నోట్బుక్కుల రవాణా సమస్యను పరిష్కరించాలి జిల్లా ఎస్ టి యు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అందించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ డీఈఓ మండల కేంద్రాల వరకు వాటిని పంపిణీ చేయడం పట్ల స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్‌టియు జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల విద్యా ప్రారంభ దశలోనే అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండటం సానుకూల పరిణామమని వారు పేర్కొన్నారు. మండల కేంద్రాల నుంచి మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు, అలాగే అధిక విద్యార్థులున్న ప్రభుత్వ పాఠశాలలకు ఈ పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్కులను తరలించడంలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని ఎస్‌టియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలవిద్యాధికారులుఎంఈఓలు స్థాయిలో సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో ఆటో రవాణా ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు తెలిపారు.

# నెహ్రూ నగర్ లో ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం, ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్, 8,రంగారెడ్డి నగర్ డివిజన్ (281) నెహ్రూ నగర్ లో బిజెపి జెండా పండుగ ఘనంగా నిర్వహించారు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్ సూచనల మేరకు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, డివిజన్ అధ్యక్షులు మణికంఠ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి , శేఖర్ యాదవ్ , చింతల్ డివిజన్ బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ సదానంద్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు ప్రతి కార్యకర్త కృషి చేయాలని



పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బస్తీ సీనియర్ బిజెపి నాయకులు లింగం వెంకటేశ్వరరావు నారాయణ గౌడ్ శ్రీనివాస్ గజానంద్ మానే సంజు ఆశ మీనా హంస రాజు గౌడ్ మురళీకృష్ణ రామ్ రెడ్డి నియోజకవర్గ బిజెపి నాయకులు, శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు,


# క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేస్తున్న తమ్మడ బోయిన అర్జున్

మిర్యాలగూడ,జూన్8(ప్రజాదర్బార్)తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ు - 10 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మిర్యాలగూడలో నిర్వహిస్తున్న సందర్భంగా క్రీడాకారులకు తమ్మడ బోయిన అర్జున్ గారు టీ షర్ట్స్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో దివ్యాంగుల క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరం ఎందుకంటే ఎంతో మంది వికలాంగుల క్రీడల పట్ల ఆసక్తి ఉన్న కూడా తోటి వారితో కలిసి ఆడలేని పరిస్థితుల్లో ఉన్న వికలాంగులను గుర్తించి వారికి ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించడం చాలా మంచి పరిణామం అని ఆయన అన్నారు క్రీడలతో వారిలో ఉన్నటువంటి . బాధలు కోల్పోయి తోటి వారితో కలిసి ఎంతో సంతోషంగా ఆడుకునే అవకాశం కల్పిస్తున్న అకాడమీ వాళ్లకి కృతజ్ఞతలు తెలిపారు ఎవరికీ ఎటువంటి సహకారం కావాలి అన్న స్వచ్ఛందంగా నేను చేస్తానికి సిద్ధంగా ఉన్నానని వారికి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో.. తిరుమలగిరి అశోక్, కోల సైదులు, అంజి బాబు, నాయిని భాస్కర్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత రైతులు చైతన్యంతో వ్యవహరించాలి

నారాయణపేట జిల్లా, మద్దూర్, మండల్ జూన్ 8 ప్రజా దర్బార్ మద్దూరు: మండలం, తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం, వరి అవశేషాల స్టబుల్ దహనం కలిగే నష్టాల మరియు చట్టాలపై అవగాహన కార పత్రం ఆవిష్కరణ చేశారు, అనంతరం, అధికారులు మాట్లాడుతూ, పంట అవశేషాలను కల్చివేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా భూమి సారవంతత కూడా తగ్గిపోతుందని రైతులు సాంప్రదాయ పద్ధతులను విడిచిపెట్టి శాస్త్రీయ పద్ధతుల ద్వారా పంట అవశేషాలను నిర్వహించాలని, పంట అవశేషాల దహనం వల్ల గాలిలో హానికరమైన వాయువులు విడుదలై ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, చిన్నపిల్లలను వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారికి



ఇబ్బందులు అధికమవుతాయని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి రైతు బాధ్యతాయుతంగా, వ్యవహరించాలని అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో, తహసిల్దార్, మహేష్ గౌడ్, ఎంపీడీఓ రామన్న, వ్యవసాయ అధికారి, ఎ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి అభివృద్ధి, శాఖల అధికారులు రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు,

# రైతులకు నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా దర్బార్)సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కలెక్టర్ విత్తనాల దుకాణాల పర్యవేక్షణ బృందాలు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విత్తనాలు, ఎరువుల సరఫరా మరియు పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. విత్తనాలు, ఎరువుల లభ్యత, పంపిణీ విధానం, నిల్వల పరిస్థితి, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు అమ్మకాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూరైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన విత్తనాల విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు అవి ఆధారాలుగా ఉపయోగపడతాయని, నకిలీ విత్తనాలు లేదా నాసిరకం ఉత్పత్తుల వల్ల రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలను పాటించని సంస్థల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న వ్యవసాయ రంగంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించా రు. నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలి, నాణ్యమైన విత్తనాలను ఎలా ఎంపిక చేసుకోవాలి, ప్రభుత్వ మార్గదర్శకాలు ఏమిటి వంటి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు .రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. . క్షేత్రస్థాయి లో విత్తనాలు, ఎరువుల దుకాణాలు, గోదాములు, డీలర్ల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల పేరుతో అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, నిల్వదోపిడీ వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సంస్థలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరైన సమయంలో, సరైన ధరలకు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో నమ్మకాన్ని పెంపొందించడం, రైతుల హక్కులను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులో ఉంచడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, నకిలీ విత్తనాల సరఫరాదారులపై ఉక్కుపాదం మోపి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద గుండ్ల తాండలో ప్రత్యేక గ్రామసభనిర్వహణ

మిడ్జిల్ జూన్ 8( ప్రజా దర్బార్): పెద్ద గుండ్ల తాండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక గ్రామసభను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గౌరవ సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభలో వర్షాకాలానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలుగు రకాల చెత్త డబ్బాల వినియోగంపై అవగాహన కల్పించడం, తాగునీటి సరఫరా మరియు సమస్యల పరిష్కారం,వనమహోత్సవ కార్యక్రమాన్నివిజ యవంతం చేయడం, రోజువారీ పారిశుద్ధ్య పనుల సమీక్ష, వీధి దీపాల మరమ్మతులు మరియు కొత్త దీపాల కొనుగోలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇతర గ్రామాభివృద్ధి అంశాలపై కూడా సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ప్రత్యేక గ్రామసభకు డిప్యూటీ సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా



సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.గ్రామాభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందించి గ్రామసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీనునాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శైలజ దానియల్ అంగన్వాడీ టీచర్ మాధవి ఆశ వర్కర్ సుగుణ స్కూల్ టీచర్ ఇవిత గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన భాగంగా కొల్లూరు గ్రామంలో గ్రామసభ :స్పెషల్ ఆఫీసర్ జయరాములు నాయక్



నవాబుపేట జూన్ 8 ( ప్రజా దర్బార్):- నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో జయరాములు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను గ్రామ సర్పంచ్ సేవియా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులు వర్షాకాల పంటలను మార్చిడి చేయాలని సూచించారు అలాగే వాణిజ పంటలను వేసుకోవాలని అన్నారు చట్టం 2026 ప్రకారం నాలుగు రకాల డబ్బాలను ప్రతి ఒక్క ఇంటి దగ్గర పెట్టుకొని ఒక డబ్బాలో తడి చెత్త మరొక డబ్బా లో పొడి చెత్త మరొక డబ్బాలో గాజు ముక్కలు, మరొక డబ్బాలో ప్లాస్టిక్ ,పేపర్స్, డైపర్స్ వేయాలని గ్రామసభను ఉద్దేశించి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సేవియా నాయక్,ఉపసర్పంచ్ సునీత జగన్,పంచాయతీ కార్యదర్శి నర్సింలు, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్,ఎల్ హెచ్ పి రాష్ట్ర కార్యదర్శి చందర్ నాయక్ , మాజీ ఉప సర్పంచ్ నరసింహా చారి, జిపిఓ సత్యం, వార్డు సభ్యులు లంబ వెంకటయ్య, టీ నరేష్, సత్యనారాయణ గౌడ్, పి మంగమ్మ, మమత, మహేందర్, నాయకులు జంగయ్య, కావాలి గణేష్, యాదయ్య గౌడ్, తదితరు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 106 అర్జీలు స్వీకరణ... సమస్యల పరిష్కారానికి అధికారులకు అడిషనల్ కలెక్టర్ల ఆదేశాలు

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్, జూన్08 (ప్రజాదర్బార్):మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) షైఖ్ అహ్మద్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి హాజరై ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 106 దరఖాస్తులు నమోదయ్యాయి.అడిషనల్ కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత



శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఆదేశించారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

మిడ్జిల్ జూన్ 8( ప్రజా దర్బార్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మసిగుండ్లపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, సహాయ సహకారాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోద శ్రీశైలం యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, రాజేష్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

మేడిపల్లి,జూన్8 (ప్రజాదర్బార్) : మేడ్చల్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను తీవ్రంగా దోచుకుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్న బాబు,జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల అండదండలతోనే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాయని విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ జిల్లాలో బీటెక్ కోర్సుల ఫీజుల కంటే ఎల్‌కేజీ,యూకేజీ విద్యార్థుల ఫీజులే అధికంగా ఉన్నాయని అన్నారు. అడ్మిషన్ ఫీజుల పేరిట 5 వేల నుంచి 20 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.అలాగే టెక్నో,ఈ-టెక్నో, ఒలింపియాడ్,వరల్డ్ వంటి పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారని ఆరోపించారు.అనేక ప్రైవేట్ పాఠశాలలు తమ ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల విక్రయాలు నిర్వహిస్తూ అదనపు భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణ, మౌలిక వసతుల పరిశీలన వంటి అంశాల్లో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల జాబితాను బహిర్గతం చేయడంతో పాటు, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిన్న బాబు, ఎండీ అన్వర్ హెచ్చరించారు.



# ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ- సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోరెవెన్యూ అదనపు కలెక్టర్ పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు






(ప్రజాదర్బార్/ మహబూబునగర్) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సీ.ఎం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను కూడా పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి, వాటి వివరాలను ప్రజావాణి ఆన్ లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. త్వరలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నందున అధికారులు దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో మున్సిపల్, ఎక్సైజ్, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, గృహ నిర్మాణం, భూ సర్వే రికార్డుల శాఖ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ ,పరిశ్రమల శాఖ కార్మిక, విద్యా ,వైద్య, ఆరోగ్యము, విద్యుత్, మైనింగ్, నీటి పారుదల, పోలీసు తదితర శాఖలకు సంబంధించిన 104 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. సెన్సస్ నమోదు పురోగతిపై సమీక్ష:

ప్రజావాణి కార్యక్రమం అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ జిల్లాలో నమోదవుతున్న జనాభా గణన (సెన్సెస్) పురోగతిపై వెబ్ ఎక్స్ ద్వారా మండల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జనగణన లో భాగంగా మొదటి విడత హౌస్ లిస్టింగ్ అనిమరేషన్ మండలంలో, మునిసిపాలిటీలలో సోమవారం సాయంత్రం వరకు 100% పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛార్జ్ ఆఫీసర్లు మండల తహసిల్దారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 82.17 శాతం జనగణన పూర్తయిందని అన్నారు. హన్వాడ చిన్నచింతకుంట మహమ్మదాబాద్ గండేడ్ మండలాలు భూత్పూర్ జడ్చర్ల మున్సిపాలిటీలు సెన్సెస్ నమోదులో వెనకబడి ఉన్నాయని ఆయా మండలాల తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సోమవారం సాయంత్రం లోపు 100% పూర్తిచేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎక్కడైనా ఆన్ లైన్ డేటా అప్డేట్ చేయడంలో సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు తలెత్తితే వాటిని మండల తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారితో సమన్వయపరచుకొని పరిష్కరించాలని అన్నారు. అలాగే మునిసిపాలిటీల కమిషనర్లతో మాట్లాడి మునిసిపాలిటీలలో కూడా 100 శాతం పూర్తి చేసి సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. “బడిబాట” కార్యక్రమం పై సమీక్ష :

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న బడిబాట కార్యక్రమం పై రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు( ఎన్రోల్మెంట్) పెంపునకు చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ జిల్లా విద్యాశాఖ తో పాటు ఇతర శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల నమోదు శాతం ఆశించిన స్థాయిలో లేదని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ఎన్రోల్మెంట్ ను పెంచేందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు. ముఖ్యంగా జిల్లా సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఇతర సంక్షేమ శాఖలు అలాగే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో లు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం కింద విద్యార్థులకు పోషకాహారంతో కూడిన రాగి జావా, పాలు అల్పాహారం గా ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ప్రీ ప్రైమరీ పాఠశాలల ప్రారంభం వాటి ప్రయోజనాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అంశాలను గ్రామసభలు, మండల స్థాయి సమావేశాలు, ఇతర ప్రజా వేదికల ద్వారా అధికారులు ప్రజలకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మునిసిపాలిటీ పరిధిలో మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేక ప్రేరణత్మక కార్యక్రమాలు నిర్వహించి, బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ హరిప్రియ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ఏప్రిల్ 24 నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. గత నెల( మే నెల) లో బడిబాట కార్యక్రమాన్ని మూడు విడతలుగా నిర్వహించామని తెలిపారు. మే రెండవ తేదీ నుంచి పల్లెలలో గ్రామసభల ద్వారా మండలాలలో మండల స్థాయి సమావేశాల ద్వారా అలాగే జిల్లాస్థాయి సభల ద్వారా బడి బాట కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం లో కొత్త ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 75 ప్రభుత్వ పాఠశాలలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్( ఏ ఐ) ఆధారిత శిక్షణను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న నూతన కార్యక్రమాలు, ప్రోత్సాహక పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారుల సహకారం అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయి లో ప్రత్యేక అధికారులు, మండల స్థాయిలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లాస్థాయి అధికారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వారు నిర్వహించే ప్రతి సమావేశంలో బడిబాట మెసేజ్ ను ప్రజలకు తెలపాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, డిఆర్ఓ నిర్మల, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఇన్చార్జి డిపిఓ వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 08 (ప్రజాదర్బార్): ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని... ప్రజావాణిలో అందజేసిన ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ‘ప్రజావాణి’ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుండి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చే ప్రజల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా సత్వరమే పరిష్కార మార్గాలను చూపాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్ మరియు (ఇంచార్జ్) పురుషోత్తం పర్యవేక్షణలో, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ( 170 ) దరఖాస్తులు వచ్చాయి. శాఖల వారీగా దరఖాస్తులు ఇలా ఉన్నాయి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బాత్రూమ్‌లకు తాళాలు వేసి ఉంచడం వల్ల, చికిత్స కోసం వచ్చే రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి పక్కనే ఉన్న సందులలో మూత్ర విసర్జన చేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి, దుర్వాసనతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఆసుపత్రి మేనేజ్‌మెంట్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. యాసారపు శిరీష భర్త మురళి, గ్రామం: వెంకటాపురం, మండలం: కేసముద్రం, చెందిన తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, భర్త తనను వదిలేసి వెళ్ళిపోవడంతో ఎలాంటి జీవనాధారం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోషించుకోవడానికి తనకు ‘ఒంటరి మహిళా పింఛన్’ మంజూరు చేయాలని కలెక్టర్ గారిని వేడుకున్నారు. గడిశల వెంకన్న తండ్రి జల్సయ్య, తాళ్ళపూసపల్లి నుండి చెముల్లాపూర్ వరకు వెళ్లే ప్రధాన సాగునీటి కాలువ (నక్షా ప్రకారం ఉన్న రోడ్డు/కాలువ) పూడికకు గురైందని, దీనివల్ల రైతులకు సాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. సర్వే నిర్వహించి, కాలువను పునరుద్ధరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. బి. మాధవి భర్త మాదంతి, గ్రామం: బంచరాయితండా, మండలం: గూడూరు, తాము పెంకుటింట్లో నివసిస్తున్నామని, వర్షం వస్తే ఇల్లంతా నానుతూ కూలిపోయే స్థితికి చేరిందని తెలిపారు. గతంలో 1ర్ లిస్ట్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇల్లు మంజూరు కాలేదని, ప్రస్తుత 2అస లిస్ట్‌లో అయినా తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఎస్.కె. ఖాసిం సాహెబ్ తండ్రి ఖాదర్ సాహెబ్, మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 102 మరియు 103 లలో గల భూమికి సంబంధించి కొంత కాలంగా సమస్య నెలకొని ఉందని, దీనిపై విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని కోరారు.

# కనకదుర్గ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



చిట్యాల జూన్ 08 (ప్రజాదర్బార్)చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా గుంజ కృష్ణ, గౌరవాధ్యక్షునిగా ఏర్పుల స్వామి, ఉపాధ్యక్షునిగా ఆగు వెంకన్న, కోశాధికారిగా సాగర్ల పవన్,ప్రధాన కార్యదర్శిగా జిట్టా సైదులు, సహాయ కార్యదర్శిగా వరికుప్పల పరుశు రాములు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుంజ కృష్ణ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని,అసోసియేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

హనుమకొండ ప్రజాదర్బార్, జూన్ 8:ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్-2026 (నీట్ - యుజి) ప్రవేశ పరీక్షలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్ష అని, అందువల్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, తగిన బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గదర్శకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ

## - దక్షిణ మధ్య రైల్వేకు చెందిన మొట్టమొదటి అధికారిక వార్త పత్రిక అయిన "దక్షిణ మధ్య రైల్వే రైలు సమాచార్" పత్రిక ప్రారంభం- సికింద్రాబాద్ రైల్ నిలయం లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహణ







(ప్రజాదర్బార్/ హైదరాబాద్) రైలు కార్యకలాపాల భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ సమీక్ష సమావేశం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన మొట్టమొదటి అధికారిక వార్త పార్టీక అయిన " ఎస్ సి ఆర్ రైల్ సమాచార్" ప్రారంభించారు. జనరల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ మరియు వివిధ శాఖల ప్రధాన అధిపతులతో కలిసి సోమవారం(08.06.2026) నాడు సికింద్రాబాద్ లోని రైలు నిలయంలో జూన్వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మూడు డివిజన్ల అనగా సికింద్రాబాద్ ,హైదరాబాద్ నాందేడ్, డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు( డి ఆర్ ఎం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ జోన్ యొక్క భద్రతా పనితీరు మొత్తాన్ని సమీక్షించారు. రైలు పట్టాలపై నిర్వహణ పనులు చేపట్టే ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రస్తావించారు. అన్ని డివిజన్లలో చేపట్టిన అగ్ని ప్రమాద నివారణ డ్రైవ్ ల పురోగతిని సమీక్షించారు. మే నెలలో ఇంజనీరింగ్, సెక్యూరిటీ, సేఫ్టీ, ఆపరేటింగ్ తదితర విభాగాల అధికారులచే నిర్వహించిన రాత్రిపూట నిర్వహించే ఆకస్మిక తనిఖీలపై కూడా సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అంతేకాకుండా ప్రైవేట్ సైడింగ్ లు అలాగే గూడ్స్ షెడ్ల వద్ద టీసీటీవీ కెమెరాల ఏర్పాటును సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు తదితర రన్నింగ్ సిబ్బందికి రైలు కార్యకలాపాల నిర్వహణలో నూతన భద్రత మార్గదర్శకాలు మరియు సురక్షిత పని పద్ధతులపై అవగాహన కల్పించి, వారిని నిరంతరం నవీకరించేందుకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ శిక్షణ కోర్సుల పురోగతిని కూడా సమీక్షించారు. అంతకుముందు ఆయన "దక్షిణ మధ్య రైల్వే రైలు సమాచార్" అనే దక్షిణ మధ్య రైల్వే అధికారిక వార్త బులెటిన్ ను ప్రారంభించారు. రైలు ప్రయాణికులకు తాజా పరిణామాలు, దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాలు, ఆవిష్కరణలు, మౌలిక సదు పాయాల పురోగతి, పనితీరుకు చెందిన ముఖ్యం శాలు, మొదలైన వాటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి, ఈ బులెటిన్ ను ప్రతి రెండు వారాలకు ఒకసారి, చిన్న మధ్య రైల్వే యొక్క యూట్యూబ్ ఇ, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, మరియు పబ్లిక్ యాప్ వంటి సోషల్ మీడియా ఛానళ్లలో విడుదల చేస్తారు. జోన్ లో ఈ తరహా మొట్టమొదటి వార్త బులెటిన్ ను ప్రారంభించినందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల విభాగాన్ని జనరల్ మేనేజర్ అభినందించారు. తాజా సమాచారం కోసం ఈ వార్త బులెటిన్ ను చూడాలని భాగస్వామ్య వర్గాల అందరిని ప్రోత్సహించారు.

# మహబూబ్నగర్- సికింద్రాబాద్- మేడ్చల్ సెక్షన్ ఎలక్ట్రిక్ యాక్షన్ సిస్టం అప్ గ్రేడేషన్ కు ఆమోదం తెలిపిన భారతీయ రైల్వే

## - దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మహబూబునగర్- సికింద్రాబాద్- మేడ్చల్ సెక్షన్ లో రైలు కార్యకలాపాలను మెరుగుపరచడానికి కీలకమైన ప్రాజెక్టు మంజూరు

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) మహబూబునగర్- సికింద్రాబాద్- వేడ్చల్ సెక్షన్ లో రైలు కార్యకలాపాలను మెరుగుపరచడానికి ఒక కీలకమైన ప్రాజెక్టును భారత రైల్వే మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు కింద ప్రస్తుతం ఉన్న 1ఇ25 కె.వి ఎలక్ట్రి క్ యాక్షన్ సిస్టం ను ఆధునిక 2ఇ25 ఏవి ఎలక్ట్రిక్ యాక్షన్ సిస్టం గా అభివృద్ధి చేయనున్నారు. సుమారు 141 రూట్ కిలోమీటర్ల మేర ఈ రైలు మార్గంలో 285.01 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పనిని చేపట్టనున్నారు. భారత రైల్వేలు దేశవ్యాప్తంగా రద్దీగా ఉండే రైలు మార్గాలలో సామర్థ్యాన్ని పెంచడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఈ ప్రాజెక్టు కూడా ఒక భాగం. 2ఇ25 కె.వి వ్యవస్థను ప్రవేశపెట్టడం వల్ల రైలు కార్యకలాపాలకు మరింత స్థిరమైన, సమర్థవంతమైన నిరంతర విద్యుత్ సరఫరా లభిస్తుంది. దీనివల్ల రైలు సేవలు మరింత సులభతరం, సురక్షితం మరియు నమ్మదగినవిగా మారతాయి. మహబూబ్నగర్- సికింద్రాబాద్ -మేడ్చల్ సెక్షన్ దేశంలోని ముఖ్యమైన అత్యంత రద్దీ( హై డెన్సిటీ నెట్వర్క్) గల మార్గాలలో ఒకటి. ఇది ధర్మవరం- డోన్- మహబూబ్ నగర్-



సికింద్రాబాద్ -మేడ్చల్- ముదిఖేడ్ -ఇండోర్- అజ్మీర్ రైలు కారిడార్ లో భాగంగా ఉంది. ఈ మార్గంలో గణనీయమైన ప్రయాణికుల మరియు సరుకు రవాణా జరుగుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఈ మార్గంలో రైలు కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయి. సరుకు రవాణా మరింత సమర్థవంతంగా మారి, దాని వేగం మరియు సామర్థ్యం రెండూ పెరుగుతాయి. ఈ ప్రాజెక్టు వలన ఈ ప్రాంతమంతా వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఆర్థిక కార్యకలాపాలకు కూడా మద్దతు కలుగుతుందని భావిస్తున్నారు. ఈ చొరవ భారతీయ రైల్వేల ఆధునిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రైలు నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అలాగే మెరుగైన రైలు మౌలిక సదుపాయాలు మరియు కార్యాచరణ సామర్థ్యం ద్వారా ప్రయాణికులకు పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుస్తుంది.